మన చరిత్ర - (6)

సాంఘిక కల్లోలం - తాత్విక జిజ్ఞాస

మహాభారత యుద్ధానంతరం ఉత్తర హిందూస్థానం అంతటా తీవ్ర సాంఘిక కల్లోలం ఏర్పడింది. దాదాపు అన్నిరాజ్యాలూ ధ్వంసమైనాయి. అపారంగా జనక్షయం అయింది వ్యవసాయం జేసేందుకు మనుషులు కొరత, వివాహం చేసుకునేందుకు వరుడు కొరత.

ధర్మరాజు అనంతరం పరీక్షిత్తు రాజైనాడు. తాని నాగవంశీయుల చేతిలో అతను తనిపోయాడు. పరీక్షిత్తు కొడుకు జనమేజయుడు సర్పయాగం చేశాడు అనగా నాగ జాతి వారిపై ఏడే ఏడే యుద్ధాలు చేసి వారిని నాశనం చేశాడు. జనమేజయుని దండ యాత్రలు తక్షశిల వరకు సాగాయి.

జనమేజయుని కాలంలో భారతం మొదటి సారి గ్రంథస్థమైంది. ఇది మహాభారతం కాదు, మూల భారతం. దీనిని రచించిన వాడు కృష్ణద్వైపాయనుడు. ఇతనికి వ్యాసుడనేది గౌరవనామం. వసిష్ఠ, విశ్వామిత్రుల వలె వ్యాసుడు కూడా వంశనామంలేక గౌరవ నామంగా తయారైంది.

కృష్ణద్వైపాయనుడు రచించిన మూల భారతాన్ని జయ అంటాము. ఆ పిమ్మట వైశంపాయనుడు పిమ్మట క్రీ॥ పూ॥ 3 వ శతాబ్దిలో సౌతి అను మహా పౌరాణికుడు మూలగ్రంథాన్ని పెంచి మహాభారతాన్ని రూపొందించాడు.

జనమేజయుని కుమారుడు శతానీకుడు. ఉగ్రసేనుడను పేరుగల విదేహ రాజు జనకుడు. ప్రవహణజైవాలి అను పాంచాల రాజు, శతానీకుని సమకాలికుడు. తక్షశిలను ఆస్థానంలోనే యాజ్ఞవల్క్య, గార్గిసంవాదం జరిగింది. ప్రవహణ జైవాలి, మొట్టమొదటిసారిగా బ్రహ్మవాదాన్ని ప్రతిపాదించిన ఉపనిషత్కర్త.

కాశీ కోసల

శతానీకుని తర్వాత కౌరవ వంశ ప్రతిష్ఠ పడిపోయింది. గంగానది వరదలో హస్తినాపురం కొట్టుకుపోయింది ఇదు దేశంలో మిడుతలదండు వల్ల పంటలు సర్వనాశనమైనందు వలన వెళ్ళాలని ధాంధోగ్య వసిష్ఠ చేటుకున్నది కురు దేశంనుండి ప్రజలు దక్షిణానికి అహోబాద్ సమీపంలో వత్స రాజ్యంలో స్థిరపడ్డారు, మిథిల దండకు తోడు వంశాలున్నుండి ఎర రాజుల దాడులు కూడా ఈ వలసకు కారణం కావచ్చు

ఇదంతా క్రీ॥పూ 1200 ప్రాంతంలో జరిగి ఉండవచ్చు. నాటినుండి బుద్ధ యుగం వరకు అనగా క్రీ పూ. 600 వరకు ఉత్తర హిందూస్థానంలో కౌరవ రాజ్య ప్రశస్తి నశించడము, కాశీ కోసల, మగధరాజ్యాలు పైకొచ్చాయి.

కౌరవాంది చేజుకున్న కౌరవులు, వత్స రాజ్యంలోనివారైనారు. ఈ రాజ్యాన్ని పరిపాలించిన వారిలో క్రీ. పూ. 600 వరకు ప్రముఖులెవరూలేరు. బుద్ధుని సమకాలీనుడైన ఉదయనుడు ప్రసిద్ధుడు. ఇతని పమకాలీనుడు అవంతిరాజు పూరోహితి ప్రద్యోతుడు మహాసేన విడిదాంకితుడైన ప్రద్యోతుని కుమార్తె వాసవదత్తను ఉదయనుడు వివాహమాడటం, సంస్కృత సాహిత్యంలో ప్రముఖ కథా వస్తువు ఉదయన కథాకోవిద గ్రామవృద్ధాన్ అని కాళిదాసు పేర్కొన్న ఉదయనుడు ఇతడే.

కోసలరాజ్యాన్ని ఇక్ష్వాకురాజులు పరిపాలించారు. వీరి వంశక్రమాన్ని ఒక్కొక్క పురాణం ఒక విధంగా ఇస్తున్నది బుద్ధుని సమకాలికుడైన ప్రసేన జిత్తు కోసల దేశాధీశులలో ప్రముఖుడు. ఇతని ప్రస్తావన బౌద్ధ యుగంలో తిరిగి కనిపిస్తుంది.

కోసల రాజ్యానికి, కాశీ రాజ్యానికి నిరంతరం యుద్ధాలు జరుగుతూ ఉండేవి. కాశీ రాజ్యం చిన్నది కాని ప్రశస్తి గొప్పది. బ్రహ్మదత్తుడు కాశీ రాజులలో ప్రసిద్ధుడు. ఇతని కాలంలో కాశీరాజ్యం కోసలరాజ్యాన్ని జయించింది. దాదాపు అన్ని బౌద్ధ జాతక కథలు బ్రహ్మదత్తుడు. కాశీ రాజ్యం చేత్తుండగా అనే మొదలౌతాయి.

మగధ రాజ్యం

శత్రుసంహారంచేస్తూ ఒక దశలో బ్రహ్మదత్తుడు పేలాదిప్రజలనుసంహరించలేకోయాడు. వారంతా బ్రహ్మదత్తుని దయాభిక్షారి, తాము యావజ్జీవ బానిసలుగా పనిచేస్తామని సంహరించ వద్దని వేడుకోగా బ్రహ్మదత్తుడు కనికరించాడు.

మహాభారత యుద్ధానంతరం విరం తశతాబ్దికం వ్యవస్థ బలహీనపడినా, సామాజిక వ్యవస్థ మౌలికంగా మారలేదు. దానివలనుకాపాడేశక్తిలేక రాజులు ధనికులు, వడలివేసి ఉండవచ్చు, లేక వారు తిరుగు బాటుచేసి పారిపోయి ఉండవచ్చు. కాని వారికి తిండి ఎలా? వ్యవసాయం, వ్యాపారం ఇతర ఉపాధులు వృద్ధి చెందితే కదా నిత్యం రాజులమధ్య అంతః కలహాలు, సర్వ విధ్వంసక యుద్ధాలతో పతనమయ్యేదశలో ఉత్పత్తిశక్తులు ఎలా పెరుగుతాయి.

మగధ మరో గొప్ప రాజ్యం కనుకనే ఇది జరాసంధుని రాజధాని జరాసంధునికి భీముని కి గదా యుద్ధం జరిగినచోటు అని, గిరివ్రజపురంలో నేటికి ఒక స్థలాన్ని జరాసంధ్ కాబైఠక్" యాత్రికులు చూపగలరు అనాటి గిరివ్రజమేనేటి రాజగిర్, బౌద్ధంనాటి రాజగృహం.

మహా భారత యుద్ధం తర్వాత మగధను బార్హద్రథులు పరిపాలించారు. ఈ వంశంలో ఆఖరి రాజు రిపుంజయుడు బింబిసారుడు ఇతనిని సంహరించి, మగధకు రాజైనాడు. బింబిసారుని కొడుకు అజాత శత్రువు. వీరి చేతిని బుద్ధుని సమకాలికులు అజాత శత్రువని తర్వాత, శిశునాగ వంశం మగధను పరిపాలించింది.

కాశీ, కోసల మగధ రాజ్యాలు మాత్రమే క్షత్రియుల అధికారం నిరాఘాటంగా సాగిన కాశీ, అవంతి, విదేహ అంగ, వంగ-అనే రోజులిని. ఇక జిజ్ఞాసకు అవకాశం ఏది కొన్ని రాజ్యాలు కూడా ఈ 5, 6 వందల కాలంలో ఉన్నాయి.

తెగల పదలిక

ఉత్తరాది నుండి దక్షిణానికి తెగల మహా ప్రస్థానం జరిగింది అంధ్ర, పుండ్ర పోలింద, మరాలివాది తెగలు వింధ్య పర్వతం దక్షిణాన ఉన్నట్లు భాంధోగో వసిష్ఠుడొనూ బతరేయు బ్రాహ్మణంలో ప్రస్తావన ఉంది ఈ గ్రంథాల రచనా కాలం క్రీ. పూ 700 ప్రాంతంలో యమునా తీరంలో వివసించిన అనస్తంత ముని, అంధ్ర గణాలలో కొన్నింటికి ఆచార్యుడు. క్రీ పూ 1000 నుండి క్రీ పూ 700 వరకూ అలలు అలలుగా దక్షిణానికి తెగలు తరలు తూనే ఉన్నాయని బోధపడుతుంది

ఈ మహాప్రస్థానం సామాజిక జీవితంలో గొప్ప మార్పును ప్రవేశపెట్టింది

సహజంగానే వర్ణ వ్యవస్థ, కుటుంబ వ్యవస్థద్వంసమైపోయాయి తిరిగి నుస్థిరతకై ఎంత ప్రయత్నం జరిగినా ఏదో ఒక రూపంలో తెగల కలయిక నమ్మకణం అనివార్యం. తెగల మహా ప్రస్థానంలో అదే జరిగింది గృహ్య సూత్రాలు రచింపబడిన కాలం ఇదే.

వర్ణ వ్యవస్థ పట్టుడల ఏదో విధంగా కాపాడాలనే ఎట్టుదల ఒక వైపున సాగినా పరిస్థితుల ప్రాబల్యం వల్ల, కొత్త ప్రాంతాలకు విస్తరించి అక్కడి ప్రజలతో కలిసి మెలిసి జీవించక తప్ప సందు, ఈ వ్యవస్థ మరొక వైపున బలహీన పడ సాగింది ఈ సంధి కాలంలోనే దక్షిణాదిన ఆంధ్ర కళింగ,

శ్రీ బలరామమూర్తి

మహారాష్ట్రాది జాతులకు ఆంతర్నాణ జరిగింది. ఈ జాతుల ప్రాదుర్భావానికి పాత కాలపు బ్రహ్మణాధిక్యతను ప్రతిపాదించే వర్ణ వ్యవస్థ తోడ్పడదు పైగా అడ్డంకంగా పరిణమించింది. సమానత్వాన్ని బోధించే బౌద్ధం అవసరమయింది. ఆంధ్ర కళింగ ప్రాంతాలలో అదికొనే బౌద్ధంవ్యాపించడానికి ఇదొక కారణంగా చెప్పవచ్చు

మహాభారత యుద్ధానికి బౌద్ధానికి మధ్య కాలం ఎన్నో విధాల మన చరిత్రలో ప్రసిద్ధి చెందింది

కృత యుగంలో ఋగ్వేదం వ్యాప్తిలో ఉంది అందులో తాత్విక జిజ్ఞాసకోసం ప్రకృతి వరుణ, అగ్ని ఇతర దేవతల ప్రస్తావన హెచ్చు. వర్ణ వ్యవస్థ చిహ్నాలున్నా, కాఠిన్యత మాత్రం లేదు.

ఈ కాఠిన్యత అథర్వణ వేదకాలంలో కనిపిస్తుంది. రామాయణ, మహాభారత గాథల మధ్యయుగంలో అథర్వణ వేదం రూపొందింది.

అథర్వణ వేదం బ్రాహ్మణాధిక్యత

బ్రాహ్మణులు అతి నిరంకుశంగా తమ పెత్తనాన్ని స్థాపించుకోటానికి, స్థిరపరచుకోటానికి చేసిన ప్రయత్నాలన్నీ ఈవేదంలో కనిపిస్తాయి. ఋగ్వేదం తర్వాత, రూపొందిన నాలు, యజుర్వేదాలకు మత పరంగా ప్రాధాన్యం ఉన్నా, సాంఘికంగా పెద్ద ప్రాధాన్యం కనపడదు.

అథర్వణ వేదంలో మంత్రతంత్రాల ప్రస్తావన, హెచ్చు. అదాద్భుత అరాధ్య దేవత, పూజలు, అవాగాలు అన్నీ ఆర్యత్వం పొందినకాలం. బ్రాహ్మణులు రూపొంది వరాన్నుతుక్కులుగా తయారైనకాలం.

అథర్వణవేదంలో బ్రహ్మణుడు (బ్రాహ్మణుని భార్య) అను మంత్రంలో ఇలా ఉంది. "ఒక స్త్రీకి, బ్రాహ్మణేతరులైన పది మంది భర్తలు ఉండవచ్చుగాక. కాని ఆపె చేతిని ఒక బ్రాహ్మణుడు పరిగ్రహిస్తే నాటి నుండి ఆపె ఆ బ్రాహ్మణునికే భార్య"

ఒకఆవుకు ఏదైనా జబ్బుచేస్తే ఆ ఆవు దూడతో ఒక దానిని బ్రాహ్మణునికి పైన ఆ జబ్బు నయమవుతుంది." అని మరొక మంత్రం.

ఇంత బాహాటంగా బ్రాహ్మణాధిక్యతను ప్రతిపాదించే మతంపై తిరుగుబాటుగానే, బౌద్ధ, జైన, బౌద్ధాదులు తలెత్తాయి

ఋగ్వేదంలో తాత్విక జిజ్ఞాస హెచ్చుగా లేదన్నాము కాని అసలు లేదని కాదు. నాసదీయ సూక్తం చూడండి

"అప్పుడు ఉనికిలేదు, శూన్యత లేదు, గాలి లేదు, ఆకాశమూ లేదు.

* * *

మృత్యువు లేదు, అమరత్వమూ లేదు రాత్రిలేదు, పగలులేదు. మొట్టలో అంతా గాఢాంధకారం అందులో నుండి వేడి పుట్టింది నిమ్మట వాంఛ,

* * *

ఈ సృష్టి రహస్యం ఎవరికి తెలుసు? దేవతలు కూడా తర్వాత వచ్చినవారే, వారికి మాత్రం ఏమితెలుసు. సృష్టికి మూల పురుషుడు ఎవరు? ఎవడీ జగత్తునంతా పరిపాలిస్తున్నాడో, అతనికి ఈ రహస్యం తెలియాలి. బహుశా అతనికి తెలియదేమో!

ఋగ్వేదంలో రేణుమాత్రంగా ఉన్న ఈ జిజ్ఞాస, ఒక వేయి సంవత్సరాలపాటు అడుగున పడ్డది, రామాయణ, మహాభారత గాథల మధ్యకాలంలో "మహాజన అని వృద్ధి దశలో ఉంది. ఉత్పత్తి పెరిగింది సంపద పెరిగింది, ప్రజల యోధేయగా యజ్ఞ యాగాదులు జరుపుకున్నారు 'రాజులు' వారిని పోషించారు. ధర్మం నాలుగు పాదాలనడిచింది. బ్రాహ్మణుల పెత్తనం పరాకాష్ఠకు చేరింది. ప్రజలు పేదసాదలు, వారి పరిస్థితి దుర్భరమైంది. ఈ పరిస్థితి ఎంతకాలం కొనసాగిందో తెలియదు. ఇదంతా క్రీ॥పూ 1000 బ్రహ్మవాది అతని ఆస్థానం లోకి ఉద్భవించని కుమారుడైన శ్వేతకేతు వచ్చాడు వ్యష్టికంటా సమాజం ఏమిటి అని ప్రవాహణుడు ప్రశ్నించగా శ్వేతకేతు నిరుత్తరుడైనాడు. తండ్రి ఉద్దాలకుని వద్దకు వచ్చి జరిగిన సంగతి చెప్పాడు. ఉద్దాలకుడు వైశాఖ ఆ విషయంలో ఏమీ చెప్పలేక ప్రవాహణుని దగ్గరకు వెళ్ళి బ్రహ్మజ్ఞానం చెప్పమన్నాడు. ప్రవాహణుడు మొదట్లో చెప్పలేదు 'ఇది రాజులకే తెలుసు బ్రాహ్మణులకు ఇంతవరకూ తెలియదు" బాగా నీవు అడుగుతున్నావు గనుక చెబుతున్నాను, విను. ఈ విశ్వం అంతా ఏక సూత్రబద్ధం. అదే బ్రహ్మ. ఇందులో వేర్వేరు విభాగాలున్నాయి అజ్ఞానులు బ్రహ్మను గుర్తించలేక తామిని, పుట్టని పూజిస్తున్నారు యజ్ఞాలు, యాగాలు చేస్తున్నారు ఇవి గుర్తించదగిన బ్రహ్మజ్ఞానం" అని ప్రవాహణ జైవాలి సమాధానం ఇచ్చాడు.

యజ్ఞ యాగాదులను విరసించటం ఇందులోని విశేషం.

బ్రహ్మ వాదాన్ని యాజ్ఞవల్క్యుడు మరికొంత అభివృద్ధిచేశాడు.

"బ్రహ్మ సదార్థ కథనము ఆత్మ ఆత్మ ప్రతిపత్తికిలో ఉంది భార్య భర్తను ఎందుకు ప్రేమిస్తున్నది? ఉత్తమ యిలలోను ఉన్న ఆత్మ సదార్థం ఒకటే అయుండును. నీవొన్ను ఆత్మ అందరిలో ఉంది కనుకనే నీవు అందరినీ ప్రేమిస్తున్నావు. ఇది బ్రహ్మవటమే ఆత్మవాదం, ఆత్మవాదం బ్రహ్మవాదం ఒకే నాణానికి రెండుమొహాలు.

గార్గి, యాజ్ఞవల్క్య సంభాషణలోనూ ఈ విషయం కనిపిస్తుంది.

అన్నిటికీ మూలపదార్థమేది అని గార్గి ప్రశ్నించినకొద్దీ యాజ్ఞవల్క్యుడు చదువగా నీరు, గాలి, సూర్యుడు, చంద్రుడు, నక్షత్రాలు దేవతలు బ్రహ్మలోకం అంటూ చాటిస్తాడు. ఎక్కడో అక్కడ ఆగాలి గదా? బ్రహ్మలోనికి మూలం ఏమిటి అనగానే, కోపంతో ఇక ప్రశ్నించవద్దు ప్రశ్నిస్తే నీతల వగులుతుందని గద్దించాడు. శేషంలోనేన పూరయతో అన్నట్లు.

ఈ గద్దింపు వెనక, భావవాద పరిమితి బలహీనత వ్యక్తమౌతాయి

వాస్తవ ప్రపంచంనుండి వేదనుండి మూల పదార్థాన్వేషణ కొరకు ఊహా ప్రపంచంలో ఎంతదూరం పోయినా, ఎక్కడో అక్కడ ఆగక తప్పదు.

మార్పు, చలనం, పుట్టుక, చావు, తుది మొదలు లేని శాశ్వత బ్రహ్మ పదార్థమేదో ఉంది అనే అన్వేషణ (the searchfor being) ఉపనిషత్తులన్నిటికీ సామాన్య ధర్మం. ఈ అన్వేషణ, నిరర్థకమని, పైకథరోనే నుర్రన ఉంది అయితే మూల పదార్థం ఎక్కడ ఉన్నట్లు,

అది ప్రపంచానికి బైటలేదు. సృష్టిలోనే ఉంది. స్థితిలోలేదు గతిలోనే ఉంది. (Not beeing but be coming) ఈ సత్యాన్ని ఆ తర్వాత 600 సంవత్సరాలకు చాటినవాడు గౌతమబుద్ధుడు.

ఆ మనిషివాడో పుట్టుకావలూ చెత్త చెదారం దాటుకుంటూ గబగబా అడుగు చేస్తున్న కాంతికి ఇల్లువద్దగర పడుతున్నకొద్దీ భయం భయంగా గుండెకొట్టుకుంటూనేఉంది. అమ్మ...అమ్మకెలా ఉందో అదే భయం గుండెల్ని పీక్కుతినేస్తోంది తనకు తల్లైనా, తండ్రైనా అమ్మ తప్ప ఇంకెవ్వరూలేరు. తను ఆ ఇంట్లోనూ, ఈ ఇంట్లోనూ అంట్లు తోమి తెచ్చే డబ్బుల్తో మందంమీది తల్లికి రాళ్ళవియ్యం గంజైనా పొయ్యలేకపోతోంది ఇక మందులేం ఇప్పించగలదు? పోనీ గవర్నమెంటు ఆస్పత్రికో చేర్చాలంటే మందం దొరకేసరికి ప్రాణాలే పోతాయి.

ఈఆలోచనలు పదిహేనేళ్ల కాంతికి రోజూ గుండె కోరచెమరుకున్నవే అయితే మాత్రం ఏంచెయ్యగలదు గనుక? ఈసమాజంలో పేద వాళ్ళకుతులికి మరోమార్గం ఏముంటుంది సర్దుబాటుకు తప్ప చిన్న వయసులోనే అనది తల్లిదీ ఇదిగో జీవితాల భారం మోస్తున్న కాంత ముంగిట్లో అడుగుపెడుతూనే భయంతో వణికిపోయింది మందంమీద తల్లిచుట్టూరా చక్కిళ్ళతనం అంతా గాభరాగా ఏమేమో చెప్తున్నాడు. వాళ్ళు చెప్పిందాని సారాంశం ఏమిటంటే కాంతల్లి జానకి మందందిగి నాదాడుగుపడినేని ధీరసంతో కన్నకూలి పోయింది అమెను లేవనెత్తి మందంమీద నడుకోపెట్టాడు. అందరివీ పేదప్రతుకులే అంతకన్నా ఏంచెయ్యగలరు గనుక.

అప్పుడే జానకి తెలివొచ్చింది. ఈ వయసులో సుఖంగా కడుపుకుంటూ ఉండాల్సిన కాంతను ఈస్థితిలో చూడగానే జబ్బులో గుండెలై పోయిన అమె కళ్ళల్లో, వేదన కన్నీళ్ళ రూపంలో ఉబికొచ్చింది

'అమ్మా ఎలా ఉందే?' ఏడుస్తూ తల్లి వక్షాన కూర్చుని అడిగింది కాంత. గోళీ కాయల్లాటి అమె కళ్ళు మరెవరి కోసమో వెదుకుతున్నాయి

"అమ్మా ఏమిటే అలా చూస్తున్నావు నేనే కాంతను" అని కుదుపుతూ చెప్పిపోతూ అంది కాంత.

జానకి చూపులు ఈ లోకంలోకి వచ్చాయి నీరసం నోటంట వచ్చే మాటల్ని నగంనగం మింగేస్తుండగా "ఎవరూ రాలేదూ!" అంది జానకి, అయోమయంగా చూస్తుంది కాంత. తనవిషయాలున్న కాంత చేతుల్ని నిమురుతూ తల్లి: నీ బతుకును కష్టాలమయం చేశాను.

నీకు బదులుగా ఇంకెంతసేపో బ్రతక లేను నేను వచ్చిపోయాక ప్రక్కని నేజీ వరం గ్రామంలో పణీంద్రరావు అని ... ఒక కామందు ఉంటాడు. ఆయన దగ్గరకి ..వెళ్ళు..ఆయన దగ్గరే...అంటూ కళ్ళు మూసింది జానకి కాంతకు ప్రపంచమంతా చీకటి అనిపించింది, తల్లి శవంమీద పడి భోరున ఏడ్చింది.

* * *

కాంతని గురించి గాని జానకిని గురించి గాని ఆ ఊళ్ళోవారికి ఆ మురికివాడెంకి తెలిసింది కాదు తక్కువ. ఇటీవలి కాలంలోనే వాళ్ళు ఈ ఊరు వచ్చారు. వచ్చినన్నటికే జానకికి జబ్బుగా ఉంది. మాట మంచితనంతో ఇద్దరూ ఎలాగో కాలాన్ని వెళ్ళమారుస్తున్నారు. ఒక్కు దాచుకోకుండా కాంత ఆ ఇంటా ఈఇంటా పనిచేసి తల్లిని తనూ పోషించుకొస్తోంది

కాంతకి అంతా అయోమయంగా ఉంది. అమ్మని ఎన్నడు నాన్న గురించి అడిగినా అనిక కన్నీరు మున్నీరై విలపించేది. ఆ విషయం మాత్రం అడగొద్దని ప్రాధేయపడేది. కుటుంబం గురించి బంధువుల గురించి కూడా కాంతకి ఏమీ చెప్పలేదు చివరి నిమిషంలో మాత్రం ఈ పణీంద్రరావు పేరు చెప్పింది ఇంతకీ ఎవరీయన ఇందువా, కాని ఆమెకు ఆదరిస్తారా? ఎవరో తేలేదు ఎక్కడైనా ఒక్కు విరిచి దాకిరిచేసి బ్రతకటమే తనకు మిగిలింది. అంతగాకాకపోతే ఆపనేదో ఆయన ఇంటోనే చేసుకొని బ్రతకొచ్చు అనుకుంటూ వేణీదరానికి చేరుకుంది కాంత

వేణీదరం ఇస్తికి చేరువలోవున్న గ్రామం ఆ వూళ్ళో వున్న పెంకుటిళ్ళే ఎట్టుమని పాతికలేవు అందులో కాస్తదాబుసరిగా దాదా ఉన్నఇల్లే పణీంద్రరావుది. ఆ వూళ్ళో అందరికీ పెద్ద మోతుబరి ఆయనే, ఆ ఇల్లు కనుక్కోవటం కాంతకి ఏమీ కష్టంకాలేదు

కాంతవెళ్ళే సమయానికి పణీంద్రరావు ఇంట్లోలేదు అతని భార్యమణి పెద్దతరారి కుటుంబ గృహిణికి సహజమైన గర్వంతో కాంతవిసాగిదిగాచూసింది "పణీంద్రరావుగారు లేరాండి?"విసయంగాఅడిగింది కాంత "లేదు ఊరెళ్ళారు, రెండోజుల్దాకా రారు. ఇంకేమన్నవనుకు? అయినా నీకేం పని?" అని అడిగింది మణి

పక్క గ్రామంలో తల్లి దక్కిపోయిందనీ అనాథనీ ఇంట్లో పని చూసుకుంటూ పడి వుంటానని కాంత బ్రతిమాలగా, బ్రతిమాలగా చివరికి ఎలాగోమొత్తంమీద అందుకు ఒప్పుకుంది మణి

రెండు రోజులు గడిచాక పణీంద్రరావు ఊరుకు తిరిగివచ్చాడు. ఇంట్లో పని పిల్లగా తమగుకున్న కాంతల్ అయనకు ఏదో తనకు బాగా పరిచితమైన బోరికలు అమ్ముగుర్తినట్లు కనిపించి ఎవో ఆస్మాయతతో కదిలిపోయాడు

"అమ్మాయ్!నీపేరేమిటి?" అని అడిగాడు. "కాంతండి" నెమ్మదిగా జవాబిచ్చింది కాంత ప్రక్కనే కాసీ అందిస్తున్న మణి, ఈప్రక్క గ్రామంలో తల్లీ, తమా ఉండేవారట తల్లి ఋణంతీర్చుకోలేదిక్కులేక ఇలా వచ్చింది ఏదో పనికిరాయంగా ఉంటుందని నేనే ఉంచమన్నాను" అంది. మీకు ఊళ్ళో లేనపుడు మీకేకో ఉత్తరం వచ్చింది చూడండి అంటూ ఒక ఉత్తరం ఇచ్చి మణి వెళ్ళిపోయింది

దాదాపు అయిదారేళ్ళ క్రితం పణీంద్ర రావుకు ఎక్కడి నుండో వచ్చిన ఉత్తరాన్ని చదివినూస్తే అది ఎవరో ఆడామెవ్రాసిన ఉత్తరం. ఆ ఉత్తరం చదివినూసి నందుకు అప్పుడాయన మండిపడ్డాడు.

అప్పటి నుండీ మణి ఆయనకంటే ఉత్తరాలు చదివినమాత్రం మానేసింది. అయితే భర్తమీద అనుమానం మాత్రం ఆరోజు నుండే ఆమెలో రాజుకుంటూ వస్తూనేవుంది. ఉత్తరం చదివి పణీంద్రరావు తదుపుకుని తలిపిపోయాడు కళ్ళల్లోనీళ్ళుచిమ్ముకొచ్చాయి పణీంద్రరావు మనసులో ఏదో అనుమానం భయంవేయాయి "మీ అమ్మ పేరేమిటమ్మా" అని భయపడుతూనే అడిగాడు. "జానకండి" అని అమె చెప్పిన సమాధానంతో అతని మనస్సులో ఒక్కసారి వెయ్యి అగ్ని పర్వతాలు పేలాయి. దుర్భరమైన వేదనతో కుమిలిపోయాడు, మణికి మాత్రం తనకో ఎలాంటి మార్పు కనిపించకుండా జాగ్రత్త పడ్డాడు.

ఆరోజు నుండి కాంత అతనికి ఆరో ప్రాణమైంది తన స్వంత విద్యలో సమానంగా అభిమానించేవాడు.

కాలేజి చదువు చదువుకున్న పణీంద్ర రావు విగర్విత, సభ్యుతా మాట్లాడుకుమంచి హృదయం. మణి ఇందుకు విన్నం. ఎన్నో అనుమానాలు ఆపోహలు. ఇద్దరు కూతుళ్ళనీ ఒక కొడుకునీ కని వదిహేనేళ్ళుగా సంసారం చేస్తున్నా అమెలో సంస్కారం లోపించడం వల్ల భర్తని అర్థం చేసుకున్నది తక్కువ. పిల్లలు ముగ్గురూ దగ్గర్లో ఐనీలో చదువుకుంటున్నారు.

వాళ్ళ సంరక్షణాభారం ఇప్పుడు కాంత మీదపడింది. పిల్లలకి కాంత ఆప్యాయతతో చాలా సన్నిహితమైంది. అక్కా అక్కా అంటూ వాళ్ళు అమెని వదిలిపెట్టేవాళ్ళుకాదు. ఇది పణీంద్రరావుకి సంతోషాన్ని కల్గించినా మణికి మాత్రం ఈ వ్యవహారం ఏమీ నచ్చలేదు. అదిగాక యౌవ్వనం మిసమిసలతో ధగధగలాడుతున్న కాంతతో ఒంటరిగా పణీంద్రరావు అప్యాయంగా మాట్లాడుతూ వుండడం యోగాసీమాలు అడిగి విచారించడం పైపేటు మాస్టర్ని పెట్టి చదివించడం, తనకూ పిల్లకూ కొన్న బట్టలూ టి వాటినే కాంతకి కొనటం, మణికో చాలా అనుమానాలు కలిగించాయి, దానితో కాంత పరిస్థితి దుర్భరమైంది. ఆ ఇంట్లో కల్లోలం ప్రారంభమైంది. పణీంద్రరావుకు యిది చాలా బాధనిపించింది అయినా తనింట్లో పనికి కుదిరిన కాంత ఇంటికిల్లాలే అయిపోయిందేమోనన్న అనుమానంతో వేగిపోతున్న మణిని ఆయన ఎంత ప్రయత్నించినా అనుమానాన్ని పోగొట్టలేకపోతున్నాడు. సహనవిహీనుడై భర్తవ్యామోహాన్ని పెంచుకొనేవికి దిగజారి పోయాడని అసహ్యాతిరేకతల్లో ఎక్కడొస్తుందో అని బాధపడుతున్న మణి ఎలాగైనా కాంతని అమాంతినుండివంపెయ్యాలని నిశ్చయించుకుంది. కాంత పెళ్ళి ప్రస్తావన ఆమే ముందు తెచ్చింది. పణీంద్ర సంతోషించి వూళ్ళో పేదవాడైనా ఉత్తముడైనవాడికిచ్చి కాంతకి వివాహం జరిపించాడు, తన ఇంటికి దగ్గర్లో ఇల్లుమాసి కాపురం పెట్టించాడు. కాంత ఇప్పుడు ఇద్దరు పిల్లల తల్లికూడా. తనెన్నడూ ఊహించని ఆప్యాయానురాగం తనకిచ్చిన పణీంద్రరావంటే కాంతకి ప్రాణం. తల్లి తండ్రి లేని లోటే ఆమెకు కన్పించనివయ్యేలేదు పణీంద్రరావు.

కాని పెళ్ళైనా కాంతమీద పనుకారంతో దాదాపు రోజూ ఆ ఇంటికి వెళ్ళే పణీంద్ర రావు ప్రవర్తన మణికిమరింత అనుమానాన్ని మనోవ్యథని కల్గించింది కాంత భర్తకి పురెక్కించి అల్లరిచేయటానికి ప్రయత్నించింది, అయితే సంస్కార వంతుడైన కాంత తమ కుటుంబానికి సన్నిహితుడైన స్నేహితుడ్ని ఎవరికైతేనేం ఎక్కడైనా ఒక్కు విరిచి దాకిరిచేసి బ్రతకటమే తనకు మిగిలింది. అంతగాకాకపోతే ఆపనేదో ఆయన ఇంటోనే చేసుకొని బ్రతకొచ్చు అనుకుంటూ వేణీదరానికి చేరుకుంది కాంత

వేణీదరం ఇస్తికి చేరువలోవున్న గ్రామం ఆ వూళ్ళో వున్న పెంకుటిళ్ళే ఎట్టుమని పాతికలేవు అందులో కాస్తదాబుసరిగా దాదా ఉన్నఇల్లే పణీంద్రరావుది. ఆ వూళ్ళో అందరికీ పెద్ద మోతుబరి ఆయనే, ఆ ఇల్లు కనుక్కోవటం కాంతకి ఏమీ కష్టంకాలేదు

కాంతవెళ్ళే సమయానికి పణీంద్రరావు ఇంట్లోలేదు అతని భార్యమణి పెద్దతరారి కుటుంబ గృహిణికి సహజమైన గర్వంతో కాంతవిసాగిదిగాచూసింది "పణీంద్రరావుగారు లేరాండి?"విసయంగాఅడిగింది కాంత "లేదు ఊరెళ్ళారు, రెండోజుల్దాకా రారు. ఇంకేమన్నవనుకు? అయినా నీకేం పని?" అని అడిగింది మణి

పక్క గ్రామంలో తల్లి దక్కిపోయిందనీ అనాథనీ ఇంట్లో పని చూసుకుంటూ పడి వుంటానని కాంత బ్రతిమాలగా, బ్రతిమాలగా చివరికి ఎలాగోమొత్తంమీద అందుకు ఒప్పుకుంది మణి

రెండు రోజులు గడిచాక పణీంద్రరావు ఊరుకు తిరిగివచ్చాడు. ఇంట్లో పని పిల్లగా తమగుకున్న కాంతల్ అయనకు ఏదో తనకు బాగా పరిచితమైన బోరికలు అమ్ముగుర్తినట్లు కనిపించి ఎవో ఆస్మాయతతో కదిలిపోయాడు

"అమ్మాయ్!నీపేరేమిటి?" అని అడిగాడు. "కాంతండి" నెమ్మదిగా జవాబిచ్చింది కాంత ప్రక్కనే కాసీ అందిస్తున్న మణి, ఈప్రక్క గ్రామంలో తల్లీ, తమా ఉండేవారట తల్లి ఋణంతీర్చుకోలేదిక్కులేక ఇలా వచ్చింది ఏదో పనికిరాయంగా ఉంటుందని నేనే ఉంచమన్నాను" అంది. మీకు ఊళ్ళో లేనపుడు మీకేకో ఉత్తరం వచ్చింది చూడండి అంటూ ఒక ఉత్తరం ఇచ్చి మణి వెళ్ళిపోయింది

దాదాపు అయిదారేళ్ళ క్రితం పణీంద్ర రావుకు ఎక్కడి నుండో వచ్చిన ఉత్తరాన్ని చదివినూస్తే అది ఎవరో ఆడామెవ్రాసిన ఉత్తరం. ఆ ఉత్తరం చదివినూసి నందుకు అప్పుడాయన మండిపడ్డాడు.

అప్పటి నుండీ మణి ఆయనకంటే ఉత్తరాలు చదివినమాత్రం మానేసింది. అయితే భర్తమీద అనుమానం మాత్రం ఆరోజు నుండే ఆమెలో రాజుకుంటూ వస్తూనేవుంది. ఉత్తరం చదివి పణీంద్రరావు తదుపుకుని తలిపిపోయాడు కళ్ళల్లోనీళ్ళుచిమ్ముకొచ్చాయి పణీంద్రరావు మనసులో ఏదో అనుమానం భయంవేయాయి "మీ అమ్మ పేరేమిటమ్మా" అని భయపడుతూనే అడిగాడు. "జానకండి" అని అమె చెప్పిన సమాధానంతో అతని మనస్సులో ఒక్కసారి వెయ్యి అగ్ని పర్వతాలు పేలాయి. దుర్భరమైన వేదనతో కుమిలిపోయాడు, మణికి మాత్రం తనలో ఎలాంటి మార్పు కనిపించకుండా జాగ్రత్త పడ్డాడు.

ఆరోజు నుండి కాంత అతనికి ఆరో ప్రాణమైంది తన స్వంత విద్యలో సమానంగా అభిమానించేవాడు.

కాలేజి చదువు చదువుకున్న పణీంద్ర రావు విగర్విత, సభ్యుతా మాట్లాడుకుమంచి హృదయం. మణి ఇందుకు విన్నం. ఎన్నో అనుమానాలు ఆపోహలు. ఇద్దరు కూతుళ్ళనీ ఒక కొడుకునీ కని వదిహేనేళ్ళుగా సంసారం చేస్తున్నా అమెలో సంస్కారం లోపించడం వల్ల భర్తని అర్థం చేసుకున్నది తక్కువ. పిల్లలు ముగ్గురూ దగ్గర్లో ఐనీలో చదువుకుంటున్నారు.

వాళ్ళ సంరక్షణాభారం ఇప్పుడు కాంత మీదపడింది. పిల్లలకి కాంత ఆప్యాయతతో చాలా సన్నిహితమైంది. అక్కా అక్కా అంటూ వాళ్ళు అమెని వదిలిపెట్టేవాళ్ళుకాదు. ఇది పణీంద్రరావుకి సంతోషాన్ని కల్గించినా మణికి మాత్రం ఈ వ్యవహారం ఏమీ నచ్చలేదు. అదిగాక యౌవ్వనం మిసమిసలతో ధగధగలాడుతున్న కాంతతో ఒంటరిగా పణీంద్రరావు అప్యాయంగా మాట్లాడుతూ వుండడం యోగాసీమాలు అడిగి విచారించడం పైపేటు మాస్

చతుర్థ ప్రణాళిక కురదల కార్యక్రమం

కుంటువడిన గమనాన్ని కూడదీసుకునేందుకు ఉపయోగపడేది మాత్రమే

ఇటీవలనే పార్లమెంటుకు సమర్పింపబడిన చతుర్థ పంచవర్ష ప్రణాళిక పార్లమెంటుసభ్యుల ఆసక్తినిగాని, జనసామాన్యపు టాసక్తినిగాని చూరగొనక పోవడం గమనార్హమైన విశేషం. అదే 12-13 ఏళ్ళ క్రితమైతే, పరిస్థితి యిందుకు పూర్తిగా భిన్నంగా ఉండేది. "ప్రణాళికల విషయంలో భారత దేశంలో యిన్నాళ్ళుగా జరుగుతున్న ప్రయోగాల" విషయంలో ప్రజలకు కలిగిన నిరుత్సాహ, నిస్పృహలేమి, ప్రస్తుత ప్రభుత్వం ప్రణాళికలను అమలుజరుపగలనన్న విశ్వాసం ప్రజల్లో లోపించడమేమి-యిందుకు కారణాలని చెప్పవచ్చు.

ప్రణాళికే కనుక అమలు జరపబడి ఉంటే, 1970-71 నాటికి ఉండి ఉండే జాతీయాదాయం 1973-74 నాడు ఉంటుందని యిప్పుడను కుంటున్న దానికన్న ఎక్కువ

ఉదాహరణకు 1966 ము సా యి దా 1970 71 నాటికి 11 7 మిలియన్ల టన్నుల ఉక్కు-దిమ్మలు తయారవాలన్న లక్ష్యాన్ని నిర్దేశించగా, ప్రస్తుత ప్రణాళిక 1973-74 నాటికి 10 8 మిలియన్ల టన్నుల ఉక్కు దిమ్మల ఉత్పత్తిని నిర్దేశించింది.

మిగతా అంశాల వివరాలను యీ క్రింది పట్టికలో యిస్తున్నాం.

అంశం	1966 ముసాయిదా (1970 71)	చతుర్థప్రణాళిక (1973-74)
అల్యూమినం	330 000 టన్నులు	220,000 టన్నులు
యంత్రపరికరాలు (నిలువ)	రు. 105 కోట్లు	రు. 65 కోట్లు
ముడి ఇనుము	54 మిలియన్ల టన్నులు	46 మిలియన్ల టన్నులు
టొగ్గు	106 " "	9 35 " "
రైల్వేసరుకు రవాణా	308 " "	26. " "
అన్పత్రి పడకలు	300,000	281 600
స్కూళ్ళలో విద్యార్థులు	97.5 మిలియన్లు	96 4 మిలియన్లు
సాంకేతిక డిగ్రీ సర్టిఫికేటులు	30,000	25 000
డిప్లొమా అనర్హతాలు	63 000	48 600
మిల్లు (వస్త్రాలు	5 476 మిలియన్ల మీటర్లు	5,100 మిలియన్ల మీటర్లు
వస్త్రాలు (చేనేత పవరుమగ్గం కాదీ)	4 562 " "	4,250 " "
టొపాలు, మిశ్రమాలు (నిలువ)	రు. 2 500 మిలియన్లు	రు. 2 500 మిలియన్లు

1968-69 లో తలసరి ఆదాయం నిలకడ గల ప్రకారం 1963-64 నాటి ఆదాయంతో అంటే రు. 319.3 సమానంగా ఉంది

మూడవ పంచవర్ష ప్రణాళికలో 1965-66 నాటికి ఉండుండన్న తలసరి ఆదాయం తన్న 1968-69 నాడున్న ఆదాయం తక్కువగా ఉందన్న విషయాన్ని మనం గుర్తుంచుకోవాలి

మన ఆర్థిక వ్యవస్థ ఎక్కువగా దిగుమతులపైన, వ్యవసాయోత్పత్తిపైన ఆధారపడి వుందన్న విషయాన్ని కూడా మనం గుర్తు చేసుకోవాలి. ముసాయిదా ప్రణాళిక ప్రకారం 1968-69 లో మనం యీ క్రింది లెక్కన దిగుమతులు చేసుకుంటున్నాం.

తయారైన ఎరువులు	60 శాతం
ముడి నూనె	64 "
మిశ్రమ, ప్రత్యేక ఉక్కు	65 "
మెరక ఉక్కు	7 "
లాగి	74 "
న్యూస్ ప్రింట్	79 "

యంత్రాలు, యంత్ర పరికరాలు రు. 513 కోట్ల విలువైనవని దిగుమతి చేసుకోబడ్డాయి. అంటే యంత్ర పరికరాల అవసరాలలో దిగుమతులు 30 శాతం వరకున్నాయన్నమాట మన ఆర్థిక వ్యవస్థ వ్యవసాయోత్పత్తి మీద ఆధారపడి వుంది. మరి వ్యవసాయోత్పత్తి వర్షపాతం మీద ఆధారపడి వుంటుంది.

స్వాతంత్ర్యానంతరం మన జాతీయాదాయ వ్యవస్థ గణనీయమైన పురోగతి సాధించిందన్న విషయాన్ని ఎవరూ కాదనరు. అయితే గడచవలసిన మార్గం ఎంతో ఉండగా. గడిచినది మటుకు కొద్ది గడాలు మాత్రమే నన్న విషయాన్నిక్కడ మనం గుర్తించాలి.

మరైతే జరగాల్సిందేమిటి? విదేశీ సహాయం పై ఆధారపడటాన్ని తగ్గించుకుంటూ పోవడంతో బాటు అదే సమయంలో వేగవంతమైన అభివృద్ధిని సాధించాలి విదేశీసహాయాన్ని తగ్గిస్తున్నాం. కాబట్టి ఆర్థిక పురోగతిని మందగించకుండా చెయ్యాలన్న వాదం సరైనదికాదు. ప్రణాళిక ముసాయిదా సరిగా యీ పొరపాటునే చేస్తోంది. విదేశీ సహాయానికి స్వస్తి చెప్పగానే సహాయం అంటూ వెనక అశోక మెహతా చేసిన వాదమంత అవసరతవరకే యాది అంటే అవసర తవరది.

సామ్రాజ్యవాద గోముఖ వ్యాఘ్రాలకు మేలిముసుగు

ఈ సందర్భంలో ప్రణాళిక వర్గంలో సోవియట్ యూనియన్‌తో బాటు సోషలిస్టు రాజ్యాలు చేస్తున్న సహాయానికి సామ్రాజ్యవాద దేశాల సహాయానికి మధ్యగల దేదాన్ని మరిచిపోకూడదు. (89 వ పేజీ) విదేశీ రుణాల మీద ఆధారపడి వున్నంత కాలం మనం మరింత తోడుగా తరగడమో, లేక పెట్టుకున్న లక్ష్యాలలో కోత కొయ్యడమో తప్పని సరవుతుంది. పరిణామమేమిటంటే సంక్షోభం!

అయితే దీనికి విరుగుడేమీ లేదా! లేకేం, ఉంది. భారత కమ్యూనిస్టుపార్టీ 1966 లోనే యీ విరుగుడును సూచించింది.

రుణాలు చెల్లింపు పై మారటోరియం విధించడమొక్కటే దీనికి పరిష్కారమార్గం అలాచేసినందు ప్రణాళిక అంచనా రెట్టింపు మొత్తం లభిస్తుంది!

అయితే ప్రణాళికా రచయితలు ఆ పనికి పూనుకోకుండా అంకెల గారడీతో సరిపెట్టుకుంటున్నారు. నాలుగవ ప్రణాళికా కాలంలో దిగుమతులు రు. 10 100 కోట్ల పెరగవుంటాయని అంచనా వెయ్యబడింది.

విదేశీ సహాయం అంచనాలు, లెక్కలు

ఈ మొత్తంలో 'అంగీకృత' విదేశీ సహాయాన్ని మినహాయిస్తే ఎగుమతుల ద్వారా సంపాదించవలసిన మొత్తం రు. 8,300 కోట్లుంటుంది. అంటే, ఎగుమతుల ద్వారా 1968-69 లో రు. 1360 కోట్లున్న మన సంపాదన 1973-74 నాటికి రు. 1900 కోట్లకు పెరగాలన్న మాట. అంటే ఏటేటా మన ఎగుమతులు 7 శాతం పెరగాలన్నమాట.

1969-70 లో మన ఎగుమతులు 3 శాతం మాత్రమే పెరిగాయి!

ఇక్కడొక తిరకాసుంది! మనం ఆశించిన ఎగుమతులు పెరగకపోయినట్లయితే ఎవరు విప్పుతారెలా? మనం మరింత తోడుగా తిరగడమో, లేక పెట్టుకున్న లక్ష్యాలలో కోత కొయ్యడమో తప్పని సరవుతుంది. పరిణామమేమిటంటే సంక్షోభం!

అయితే దీనికి విరుగుడేమీ లేదా! లేకేం, ఉంది. భారత కమ్యూనిస్టుపార్టీ 1966 లోనే యీ విరుగుడును సూచించింది.

రుణాలు చెల్లింపు పై మారటోరియం

శ్రీ మొహిత్ సేన్

ప్రకటన.

విదేశీ కంపెనీలకు చెందే లాభాలు, రాయల్టీలు వగైరాల చెల్లింపుపై నిషేధం విధింపు.

అయితే తనవర్గ రాజకీయాల దృష్ట్యా, పాలకపార్టీ యీ సూచనలను త్రోసిపుచ్చింది

నిరుద్యోగ రక్కసి

నిరుద్యోగ సమస్య విషయంలో కూడా, (నిరుద్యోగుల సంఖ్య విషయంలో అంచనాలు తప్పన్న నెపంపై) (మిగిలిన అంకెలన్నీ రెపైట్టు!) ప్రణాళికలకాస్త్ర భావం చూపుతోంది ఇది చాలా హేయమైన విషయం. నిరుద్యోగం దృష్ట్యా సాంకేతిక విద్యావకాశాలను కోతపెట్టడం కోదనీయం. నాల్గవ ప్రణాళికాంతానికి సాంకేతిక విద్యా కోర్సుల్లో ప్రవేశాల స్థాయి 1968-69 స్థాయికి సమానంగా' ఉంటుందంటే పరిస్థితి ఎంత దిగజారుతుందో తెలుసుకోవచ్చు

పాలకులు కన్ను మూసుకున్నంత మాత్రాన నిరుద్యోగం మాయంకాబోదు, పైగా, అది మహా భీకర ప్రమాణాన్ని జేరుకోబోతోంది. వెనుకటి ప్రణాళికల అంచనా మేరకు యీ ప్రణాళికాంతానికి మన దేశంలో నిరుద్యోగుల సంఖ్య 2 కోట్ల 30 లక్షల స్థాయికి జేరబోతోంది అంటే, మిక్కిలి ముఖ్యమైన ఉత్పత్తి శక్తి-శ్రమశక్తి వృథాకావడం అత్యంత శోచనీయమైన విషయం నిరుద్యోగులవలన యువకుల ఓట్లకు కూడా వాడ్డిపోయాయి. వారిలో పెరుగుతున్న విసుగు, నిరాశా, నిస్పృహలను తక్కువ అంచనా వెయ్యడానికి వీలేదు.

"పురోగమనానికి ముందు కోలుకునే ప్రయత్నం" అన్న ప్రణాళిక మొదటి లక్ష్యం నాదరలో పాలకపార్టీ విఫలమైందని చెప్పవచ్చు

పోతే, పాలక పార్టీ లక్ష్యాల్లో రెండవది వ్యవసాయరంగంలో సత్వరాభివృద్ధి సాధన.

సాంద్ర వ్యవసాయం

1949-50 & 1968-69 కి మధ్య దశలో వ్యవసాయోత్పత్తి సాలు సరి సగటు పెరుగుదల 2. 92 శాతం. ఇప్పుడీ సాలు సరి అభివృద్ధిని 5 శాతానికి పెంచాలి (ప్రణాళిక 121 వ పేజీ ప్రకారం యీ అభివృద్ధి "అదనపు భూమిని సాగులోకి తీసుకురావడంద్వారా" కాదు సాధించబడేది ముఖ్యంగా సాంద్ర వ్యవసాయం ద్వారా సాధించవలసి వుంది అధిక దిగుబడినిచ్చే మేలిరకం విత్తనాలు బహుళ సస్యవిధానం అమలు ద్వారా 21 మిలియన్ల టన్నుల ఆహార ధాన్యాలు అధికంగా (లక్ష్యంలో 2/3 వంతు) లక్ష్యమవుతాయని తలపబడుతోంది.

ఇందుకుగాను, సాంకేతిక పద్ధతుల అమలు, పనిముట్ల సౌకర్యాల పెంపు మార్కెటింగ్ సౌకర్యాలు పెంచడమే మార్గమని ప్రణాళికా కర్తలు విశ్వసిస్తున్నారు. వ్యవసాయ సంస్కరణల అమలు. చిన్న కమతందార్లకు, వ్యవసాయ కార్మికులకు సహాయం చెయ్యడం ప్రస్తుత వారి ఆలోచనలోనే లేదు.

ఈ విషయంలో ఏదైనా చేసినా, "పైపైనవ్వ విప్లవం. ఎర్ర విప్లవంగా మారకుండా" చూసే మేరకు మాత్రమే చెయ్యాలని ప్రణాళికారచయితల భావంలా వుంది.

వారి "కొత్త" వ్యూహంలోని అంశాలేమిటి? సవరింపు, పిటిపాడుపరి, రసాయనిక ఎరువులు. కొత్త విత్తనాలు, బహుళ సస్య, సాంద్రవ్యవసాయం, పనిముట్ల సౌకర్యాలకల్పన, మార్కెటింగ్, ధరల విధానాన్ని మెరుగొనర్చడం. (121.122 పేజీలు.)

ఈ వ్యూహం అమలుకు (తృతీయ ప్రణాళికలో యిది రు. 1089 కోట్లు కాగా) రు. 2723 కోట్లు కేటాయింపు జరిగింది.

తృతీయప్రణాళికలో వ్యవసాయరంగంలో పెట్టుబడి రు. 1460 కోట్లకాగా ప్రభుత్వ రంగం రు. 660 కోట్లు లేక 43 శాతం భరించింది. చతుర్థ ప్రణాళికలో వ్యవసాయ రంగంలో పెట్టుబడి రు. 3718 కోట్లుకాగా ప్రభుత్వరంగం రు. 2118 కోట్లు, లేక 56 శాతం భరించాల్సి ఉంటుంది (పేజీ 53). ఇది గమనార్హమైన విశేషం.

పెట్టుబడుల వ్యూహం

వ్యవసాయరంగంలో ప్రణాళికలో కేటాయింపబడిన పెట్టుబడులకు తోడు, వ్యవసాయ పరిశ్రమల కార్పొరేషన్లు, భూఅభివృద్ధి బ్యాంకులు, సెంట్రల్ కోఆపరేటివ్ బ్యాంకులు మొదలైన ఆర్థిక సంస్థలు పెట్టే పెట్టుబడులు రు. 950 కోట్లు కూడా పరిగణనలోకి తీసుకోవాలి గ్రామీణ విద్యుదీకరణ కార్పొరేషన్ నుంచి రు. 150 కోట్లు పెట్టుబడి పెరుగుతుంది.

ఇవన్నీ కలిపితే, వ్యవసాయ రంగంలో పెట్టుబడి మొత్తం రు. 3828 కోట్లవుతుంది. పరిశ్రమలకు కేటాయింపబడిన మొత్తం (రు. 3,338 కోట్లు) కన్న ఎక్కువన్న మాట.

అంటే, మన ప్రణాళికా లక్ష్యాల్లో రెండవ, మూడవ ప్రణాళికలతో పోలిస్తే ఒక పెద్ద మార్పు - ప్రపంచ బ్యాంకు సలహాకు అనుగుణమైన మార్పు వచ్చిందన్న మాట!

కొత్తగా స్వాతంత్ర్యం సాధించుకొన్న దేశాల్లోని దేశభక్తియుత ప్రజలలో, తమ తమ దేశాలను పారిశ్రామికం చేసుకోవాలని వున్న ప్రగాఢమైన వాంఛను యీ "పిచ్చి మాడ" వ్యూహం విరుద్ధమైనది.

వ్యావసాయిక పెట్టుబడిదారీ విధానం

వ్యవసాయ పెట్టుబడిదారీ విధానానికి, కొత్తగా స్వేచ్ఛను సాధించుకున్న అనేక యితర దేశాల్లోకన్న, భారతదేశంలో ఎక్కువ ప్రాతిపదిక ఉన్నమాట నిజం. అయితే అది చాలా సంకుచితమైనది, కాగా, యీ రంగంలో గొప్ప విజయాలేవో సంభవిస్తాయని నాడానికి తావులేదు.

వ్యవసాయ రంగంలో ముందంజ వేసేమాట ఎలావున్నా పెట్టుబడిదారీ శక్తులను బలపరచడం మటుకు జరుగుతుంది

వ్యవసాయోత్పత్తిలో 5 శాతం పెరుగుదల అన్నదే చతుర్థ ప్రణాళికలో కీలకాంశం. అయితే అది సాధ్యపరుచుకుందరి నష్టం దుకు అస్కారం స్వల్పం. మరి, అది సాధ్యంకానిపక్షాన ప్రణాళికా భవనమంతా కూలి పడుతుంటుంది.

తగిన ప్రజాతంత్ర వ్యవస్థా మార్పులు చెయ్యకుండా, స్వామ్య వాదంతోను, భూస్వామ్య విధానంతోను గట్టిగా పేచీపడకుండా, పెట్టుబడిదారీ సంతాన పురోగమించాలన్న సంకల్పం, పాలకుల తత్వయత్నంలో కనిపిస్తోంది. అంటే 1965-66 వెనుక నరిస్థితికి దిగజారడంకాక వేరేమీ కాదు, తమ రాజకీయ మార్పుస్థానికి అనుగుణంగా ఆర్థిక రంగంలోకూడా మార్పు వస్తుందనే ప్రయత్నమే యిది

ఈ దోరణి యింతకుముందు అనుభవం పొందింది. భవిష్యత్తులోకూడా పొందుతుంది 1970 దశాబ్దంలో భారత ప్రజలు యింతటితో తృప్తిపడి ఊరుకోరు. ఇంతకుమించి చాలా జరగాలన్నదే వారి వాంఛితం.

(న్యూఏజ్‌నుండి)

అంతరిక్ష యానాలు ఉపయోగాలు

చోట్లకు, పురాతత్వపరిశోధన వగైరా జరుగుతున్న చోట్లకు పరుగులు, సామాన్లు అందచేయడానికి విమానాలు పుండక తప్పని స్థితి. ఇప్పుడు గాని, భవిష్యత్తులో గాని అటువంటి పనులకు ఉపగ్రహాలు ఉపయోగపడవు. కాని, వ్యోమనౌకలతో మాత్రమే జరిగే పనులు ఎన్నో వున్నాయి.

ఉదాహరణకు వాతావరణ సూచన సంగతి తీసుకోండి. ఈ వేళ ప్రపంచం అంతటా వాతావరణ సమాచారం తెలిపే కేంద్రాలు వందలాది వరకు కొనివున్నాయి. రాకపోకలకు వీలుకాని ప్రదేశాలలోను ఎత్తయిన పర్వత ప్రాంతాలలోనూ, దృఢ ప్రాంత ప్రదేశాలలోనూ భూమిమీదనే వుండి, ఆటోమేటిక్‌గా పనిచేసే కేంద్రాలు వాతావరణ సమాచారం తెలుపుతూనే వున్నాయి బెలూన్లు, వాతావరణ సర్వేక్షణ విమానాలు కూడ పుపయోగిస్తున్నారు

అయితే పైన చెప్పిన అన్ని విధానాలనూ యీ గోళంలో 30 శాతం ప్రదేశాన్ని మాత్రమే పరిశీలించడం సాధ్యం అవుతూంది. ధృవ సముద్రంమీద వాతావరణ కర్మాగారంలో గాని, ఇతర మహాసముద్రాలలోగాని ఏం జరుగుతుందో తెలియదు అలాగ తెలియకుండావున్న ప్రదేశం ఈ గోళంలో 70 శాతం వరకూ వుంది. అయినా భూమి మీద వాతావరణాన్ని తెలిపేందుకై ఎన్నటి కన్నుకు ఉజ్జాయింపు లెక్కన వాతావరణం ఎటు ఇస్తూనే వున్నారు మనగోళంలో విశేష భాగంలోని పరిస్థితులు తెలియకపోవడం చేత వాతావరణ సూచనలు తప్పుతుంటాయి. ఆ విధమైన పొరపాట్లు మూలంగా ఎంతో ఆర్థికనష్టం కలుగుతూంది. నౌకాయానం, విమానయానం, చేపల వేట నష్టపడుతున్నాయి.

'మెటిమోర్' వాతావరణ ఉపగ్రహాల సాయంతో అంతరిక్షంనుంచి వాతావరణ పరిశీలన వ్యవస్థ కొనసాగుతూందని తెలుసుకోడం మంచిది. వీటివ్వారా గోళం అంతటా వాతావరణం ఎల్లావుందో తెలుస్తూంది అల్పవ్యవధిక, దీర్ఘకాలిక వాతావరణ సూచనలు యివ్వడానికి వీలు కలుగుతూంది ఈ సమాచారాన్నిబట్టి ఉత్తర, దక్షిణ ధృవ సముద్రాలలోని మంచుగడల స్థితిగతులు, హిమవ్యాప్తి నిర్ణయింపబడగలుగుతున్నాడు, ఈ సమాచారంఎంతఅవసరమో వేరేచెప్పనక్కర లేదు ప్రాకృతికవిపరీతాలు వస్తూందని తెలుస్తే అయా ప్రాంతాల ప్రజలు రక్షణకు తగు దర్యాప్తులు తీసుకొంటారు. ఓడలు మంచిహార్బర్లకు చేరుకొంటాయి దానవాలను గురించి అధికారులు తగు జాగ్రత్తలు తీసుకొంటారు. వాతావరణ ఉపగ్రహాల వలన దేశ ఆర్థిక వ్యవస్థకు, మనుష్యునికి చాల ప్రయోజనాలున్నాయని చెప్పడానికి ఇది చాలును.

గోళ వ్యాప్తంగా యీ మాదిరి సమాచారాన్ని విమానాలు ఇవ్వలేవు. వాతావరణ ఉపగ్రహాల ఉపయోగ దామాన్యానికి ఈ పుదాహరణ చాలు.

మరో పుదాహరణ మెర్నియా-1 వార్తా సమాచార ఉపగ్రహం మిలియన్లాది సోవియటు ప్రజలిప్పుడు సమన్వితమై వున్నారు. దూరాన్ని దగ్గరు చేసింది. మామూలు రేడియో రిలే స్టేషన్లు, లైన్లద్వారా ఆ పనిచేయడానికై ఎంత శ్రమ, ఎంత ఖర్చు, ఎంత పని అవసరమవుతుందో ఆలోచించండి ఒకే తరహాకు చెందిన ఆ మాదిరి ఉపగ్రహాలు కొన్నింటిని నిర్మించడం, కక్ష్యలోకి నంపడం, కావలసిన ఏర్పాటు చేయడానికి అయ్యే ఖర్చుకన్న రేడియో రిలే లైన్లు వేయడం ఎక్కువ పని. భూమి మీద వున్న కేంద్రాలు రేడియోద్వారా అందుకోడానికి వీలులేని మానవ దోషిత వ్యోమ నౌకలతో వార్తా సమాచారాలు అందించడానికి మెర్నియా 1 ఉపగ్రహం బాగా ఉపయోగించాయి, సోవియట్ వ్యోమ నౌకల విషయంలో అవి మరీ ముఖ్యం అయాయి. ఏమంటే వాని ప్రయాణ కాలంలో 70 శాతం కాలం అవి సోవియట్ యూనియన్‌కి వెలుపలనే వుంటాయి ఇటీవల కాలంలో సోయూజ్-6, సోయూజ్-7, సోయూజ్-8 అనిన బృందయాత్రలు వానితో వార్తా సమాచారాలు మెర్నియా-1 ద్వారా సమర్థంగా వుపయోగపడింది

నౌకాయానం, సముద్ర విజ్ఞానం భూమి భాగపరిశీలన, 'మెదలైనవాటి' వుపయోగించే ఉపగ్రహాల శక్తిసామర్థ్యాలు. ఉపయోగం గురించిగాని, భూమిని గురించి వివిధ పరిశీలనలు జరిపే పరికరాలు అమర్చి, సమీప భవిష్యత్తులో అంతరిక్షంలోకి పంపనున్న కేంద్రాలు గురించిగాని ఇక్కడ నేను చెప్పబోవడంలేదు.

ఇంతకీ చెప్పేదేమంటే వేర్వేరు తరహాల ఉపగ్రహాల దూరకల్పనకు, నిర్మాణానికి, వాటిని మెరుగుపరచడానికి అయ్యే ఖర్చు వాటిని ఉపయోగంలో పెట్టాక అతివేగంగా, లాభంతో తిరిగివస్తుంది. వాటివలన ఆర్థికంగా చాలా ప్రయోజనాలు వున్నాయి.

మరొకటి మరచిపోకూడదు. స్వయం చరిత పరిశోధక ఉపగ్రహాలు రాత్రి అభివృద్ధికి ఎంతో ముఖ్యం. ఏమంటే అవి విశ్వ రహస్యాలను బయటపెడతాయి ప్రకృతి సూత్రాలు కొత్తవాటిని బయటకు తెస్తాయి.

"ఉపగ్రహాలద్వారా మన పరిసర ఆకాశం గురించి మన పరిజ్ఞానం పెరిగింది సూర్యుడు, గ్రహాలు, మనం నివసించే భూమి గురించి విశేషంగా తెలుసుకొన్నాం. అత్యున్నత దూరంలో వాతావరణంలోని కూర్పు, వివిధ పదార్థాలు గురించి వ్యోమ నౌకలలో అమర్చిన పరికరాలు మనకు ఎంతో చెప్పాయి. రేడియేషన్ బెల్టును చూపించాయి. భూమియొక్క అయస్కాంత మండలం కొలతలను యిచ్చాయి ఎగువ వాతావరణంలోని ఎలక్ట్రోస్టేటిక్ మండలాలను పరిశోధించాయి. కాస్మిక్ కిరణాలను, సూక్ష్మ ఉల్కలను చూపించాయి. సమీప ఆకాశంలో జరిపిన పరిశీలనలు యివిగాక ఎన్నో వున్నాయి. వీనికి తోడు సూర్య మండలం చుట్టూ వున్న అంతరాళంలో ఎంతో పరిశోధన, పరిశీలన జరిగింది.

ఇక్కడో ప్రశ్న తప్పకుండా వస్తుంది! స్వయంచోదితాలైన ఉపగ్రహాలు భూమికి ఆహారంగా సమాచారం పంపుతుండగా మనుష్యుడు అంతరిక్షంలోకి ఎందుకు వెళ్ళడం? తప్పక వెళ్ళాలి, స్వయంచలిత పరికరం ఎంత అద్భుతమైనదైనా పరికరాలు అందించిన సమాచారాన్ని మాత్రమే అది భూమికి పంపిస్తుంది ఎంతో ఆసక్తికరమైన విషయాలు తెలియవలసి వున్నాయి వానిని చెప్పేందుకు యింకా పరికరాలు సృష్టించబడలేదు. బహుపైపిర్యంగల దృశ్యాలనూ ఘటనలనూ చూడగలవాడు, గ్రహించగలవాడు మనిషే. తాను చూసిన వానిని వివేచనచేసి, సూత్రీకరించగలవాడు అతడే. సంపూర్ణ సమాచారం భూమిమీదకు రావాలంటే మనుష్యుడే నడవడం.

ఆ విధంగా మనుష్యుడు లేకుండానూ, మనుష్యునితోనూ పరిశోధనమంచిన ఉపగ్రహాలూ, అంతరిక్ష నౌకలూ చేసిన పరిశీలనల పరిణామంగా ఆసారమైన పరిశోధనల సమాచారం లభిస్తుంది, అది నేడు అంతరిక్ష పరిశోధనల అవసరం. సామర్థ్యం ఎంతవుందో నిర్ణయించే గుణాత్మక మయిన ఫలితాలను యిస్తుంది.

ఆఖరిలేఖ

(4 వపేజీ తరువాయి)

నహో నరిగెత్త కొచ్చింది కాంత.

'ఏమండీ' అంటూ ఫణీంద్రరావు శరీరం మీదనడి భోదున ఏడ్చింది మణి. 'కాంతా మీ నాన్న' పికింకలేకు అంటూ కాంతను కౌగిలించుకుని బావురుమంది. వణి మరణ వార్త తెలియగానే కాంత గుండె నగిలింది.

నిర్జీవమైన ఫణీంద్రరావు ముఖం మీద వంత్తిస్తి, ప్రశాంతత వెలుగుతున్నాయి.

డాక్టరుగా ఉండండి!

పోస్టు ద్వారా హోమియో పతి చదివి M. D. H డిగ్రీ పొందండి.

ఉచిత ప్రాస్పెక్టస్‌కు వ్రాయండి:

HIND HOMEOPATHIC COLLEGE
(V.A.) Sonepat (Haryana)

దక్షిణ మధ్య రైల్వే
టెండరు నోటీసు

1-8-1970 నుండి 6 నెలల కాలానికి ఎస్. ఓ. ఆర్. సికింద్రాబాద్, విజయవాడ మరియు హుబ్లీ రైల్వేస్టేషన్స్‌లో డిపార్టుమెంటు వారిచే నడుపబడు కేటరింగ్ యూనిట్స్‌కు ఈ క్రిందివి సప్లయి చేయుటకు దక్షిణ మధ్య రైల్వే సికింద్రాబాద్ వారి కొరకు భారత రాష్ట్రపతి తరపున చీఫ్ కమ్మర్షియల్ సూపరింటెండెంట్, సికింద్రాబాద్‌వారిచే సీలువేసిన టెండర్లు కోరబడుచున్నవి.

1. శనగపప్పు
2. వేపిన శనగపప్పు
3. పెసరపప్పు

} ఎర్నెస్టుమనీ. రు 500/-

2. సుమారు కాంట్రాక్టు విలువ రు. 20,000/-
3. పరకులు, నిలువలు మొదలగునవిలో నున్న టెండరు ఫారముల కొరకు సెట్ ఒకటికి రు. 5/- (ఎట్టి పరిస్థితిలోను తిరిగి యివ్వబడదు) చెల్లించి చీఫ్ కమ్మర్షియల్ సూపరింటెండెంట్ వారి ఆఫీసు కేటరింగ్ సెక్షన్, న్యూ అడ్మినిస్ట్రేటివ్ బిల్డింగ్, సికింద్రాబాద్-25 వారి ఆఫీసునుండి 28-6-1970 సాయంత్రం 3 గంటల వరకు పొందవచ్చును.
4. ఎర్నెస్టుమనీ డిపాజిట్ క్రింద రు. 500/- నగదును-లీడ్-కాషియర్ దక్షిణ మధ్య రైల్వే, సికింద్రాబాద్‌వారికి 29-6-1970 న మధ్యాహ్నం 1 గంట లోపల చెల్లించి అరసీదు టెండరుకు జతపరచి పంపాలి
5. టెండర్లు 2-7-1970 మధ్యాహ్నం 1 గంట వరకు స్వీకరింపబడును. తిరిగి అదేరోజు సాయంత్రం 3 గంటలకు అన్నటికి హాజరుగా నున్న టెండరుదార్ల సమక్షంలో తెరవ బడును

చీఫ్ కమ్మర్షియల్ సూపరింటెండెంట్,
సికింద్రాబాద్.

PUB 99/70-71

దక్షిణ మధ్య రైల్వే
టెండరు నోటీసు

1-9-1970 వ తేదీనుండి ప్రారంభమగు 6 నెలల కాలానికి ఎస్. ఓ. ఆర్. సికింద్రాబాద్, విజయవాడ మరియు, హుబ్లి రైల్వే స్టేషన్‌లో డిపార్టుమెంట్ వారిచే నడుపబడుచున్న కేటరింగ్ యూనిట్స్‌కు ఈ క్రిందివి సప్లయి చేయుటకు దక్షిణ మధ్య రైల్వే, సికింద్రాబాద్ వారి కొరకు భారత రాష్ట్రపతి తరపున చీఫ్ కమ్మర్షియల్ సూపరింటెండెంట్, సికింద్రాబాద్‌వారిచే సీలువేసిన టెండర్లు కోరబడుచున్నవి.

వరుస నెంబరు	వస్తువులు		ఎర్నెస్టు మనీ రూ.
1.	(1) మినప పప్పు	...	1 050-00
	(2) టూర్ దాల్	...	675-00
	(3) నువ్వుల నూనె	...	375-00
	(4) ఎండు మిరపకాయలు	...	475-00
	(5) చింతపండు	...	550-00
2.	సుమారు కాంట్రాక్టు విలువ		రూ. 1,17 000-00

3. పరకులు, నిలువలు మొదలగునవిలో నున్న టెండరు ఫారముల కొరకు సెట్టు ఒకటికి రు. 5/- లు (ఎట్టి పరిస్థితిలోను తిరిగి యివ్వబడదు) చెల్లించి చీఫ్ కమ్మర్షియల్ సూపరింటెండెంట్ వారి ఆఫీసు కేటరింగ్ సెక్షన్, న్యూ అడ్మినిస్ట్రేటివ్ బిల్డింగ్, సికింద్రాబాద్-25 వారి ఆఫీసునుండి 28-6-1970 సాయంత్రము 3 గంటల లోపల పొందవచ్చును.
4. ఎర్నెస్టు మనీని చీఫ్ కాషియర్, దక్షిణ మధ్య రైల్వే - సికింద్రాబాద్ వారికి 29-6-1970 వ తేదీ మధ్యాహ్నం 1 గంట లోపల నగదుగా చెల్లించి, ఆ నగదు చలాను టెండరుకు జతపరచి పంపాలి.
5. టెండర్లు 2-7-1970 వ తేదీ మధ్యాహ్నం 1 గంట వరకు తీసుకొనబడును. తిరిగి అదేరోజు సాయంత్రం 3 గంటలకు అన్నటికి హాజరైన టెండరుదార్ల సమక్షంలో టెండరు తెరవబడును.

చీఫ్ కమ్మర్షియల్ సూపరింటెండెంట్,
సికింద్రాబాద్.

P U B 100/70 - 71